for H. E. H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౨-౦-౦
అర్ధ ,, ,, ౧-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

ఒక వారము తరువాత ప్రాతిపత్రిక కోరినయెడల వెలకు పంపింతి లేదు.

HYDERABAD, (Dn) SATURDAY 22-7-33

102887

సంపుటము ౮ } శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ ఆషాఢ బ॥ ౩౦ శనివా. ౬-౧౦-౧౩౪౨ ఫ॥ { సంచిక ౨౩

మరల శాసనోల్లంఘనము; కాంగ్రెసు లొంగదు

గతమును కర్తవ్యమును గూర్చి

గాంధిమహాత్ముని వాఙ్మూలము

గాంధి మహాత్ముడు రాజప్రతినిధిగారు తనకు దర్శనమీయ నిరాకరించిన విషయమును పత్రికలలో ప్రకటనకై యిచ్చిన యొక వాఙ్మూలమందు తెలిపెను. "దర్శనమే యొసగబడియుండినచో ఆసంభాషణలో నే నేమి చెప్పియుండెడివాడనో యది రాజప్రతినిధిగారు తమలో ఊహించుకొనగలుగవలసి యుండెను. శాంతిని నిల్పుటకు మార్గముల వెదయుటకై ప్రార్థనయే నేను చేసినది. ఆ ప్రార్థనను దాని యోగ్యతాయోగ్యతలనుబట్టి తీర్పవలసి యుండెను.

"మహాసభలో జరిగిన కార్యక్రమము కావలెనని రహస్యముగా నుంచబడిన దేలయనగా రాజప్రతినిధికి దర్శనార్థమై నేను గావించిన ప్రార్థనపై దుష్ప్రభావము కలుగకుండుటకే. నాకును నేను సంబంధించినంతవరకు తలుపును ఎప్పుడును వేయను. ఏమాత్రమైన అవకాశము లభించినను రాజప్రతినిధిగారి తలుపుతట్టుటకు నేను సంకోచింపను. అధికారుల విషయము చూడగా, కాంగ్రెసు శాసనోల్లంఘనమును పూర్తిగా మూసివేసినచో తప్ప తదితర పక్షమందు తలుపు యికరల తెరవబడకుండ వేయబడినదనియే నేననుకొనుచున్నాను. కాంగ్రెసుమాత్రము శాసనోల్లంఘనమును వదలజాలదు." అని గాంధిగారు తెలిపెను. జులై ఆఖరులోపల నేనేమియు చేయను. అంతవరకు శాసనోల్లంఘనము నిల్పియే యుంచబడును." అని మహాత్ముని వాఙ్మూలమును ముగించెను.

"డెయిలీ హెరాల్డు" పత్రికకు తంతి

అహమదాబాదు చేరినతర్వాత గాంధిమహాత్ముడు జరిగినదానినంతయు గూర్చి 'డెయిలీ హెరాల్డు' పత్రికకు తంతిద్వారా తన యభిప్రాయమును తెలిపెను. అందులో ఇట్లు చెప్పెను.

"నేనవసరమును కోరకున్నను రాజప్రతినిధిగారు నా ప్రార్థనను నిరాకరించుటచే పరిస్థితము శాంతిలక్షణమే లేదు. నేను చూచుచుండగనే తలుపును గడియ వైచుటవలన, నేను అగపడనైతిని. శాంతికి ఆధారమేమి యున్నదానిని చెప్పుట కష్టము. అయితే తిన్నగ అని అర్థమగును, ఇర్విను గాంధి సంధిని సాధ్యమైనంతవరకు ఉద్ధరించుటయై యుండెడిది. ఏలననగా, ఆసంధిని పలుమారులు భగ్నము చేసినది కాంగ్రెసుకాదు, ప్రభుత్వమేయని నేను నిరూపింపగలను.

తెల్లపత్రము ఎవరిని గాని తృప్తిపరుపలేక పోయినది. అది కాంగ్రెసు నెప్పుడును తృప్తిపొందింపజాలదు. ప్రభుత్వమునకును కాంగ్రెసుకును సమ్మతమగు మరియొకరకమైన విధానమునొనర్చ సిద్ధముగా నున్నది.

ప్రభుత్వమువారు ఉన్నట్లుండి ఏదైన చేసినచో తప్ప, ఇతరపక్షమున విరామావధికి తర్వాత శాసనోల్లంఘనము తప్పక ప్రారంభింప బడగలదు.

"పరిస్థితము కాంగ్రెసుకు అధ్యక్షులుగా నున్నవారు గుంపుశాసనోల్లంఘనమును, పన్నుల నగవేయు ఉద్యమమును, నిలిపివేయుచున్నారు. రహస్యపద్ధతిని వారు దూషించుచున్నారు. కాంగ్రెసు సంఘములు రహస్యపద్ధతిలేనిది పనిచేయజాలవు గనుక వారు ప్రస్తుతమునకు కాంగ్రెసు సంఘములన్నిటిని ఊడబెరికి వేయుచున్నారు. ఉద్యమము విఘ్నపూరిత మగుచో అప్పుడును యోచించుటకు ముందుకూడ సిద్ధముగానున్నది."

గాంధిమహాత్ముడు జులై ౧౯ నాడు అహమ్మదాబాదుచేరి మిల్లు ఏజంటులగు రాన్చో చన్నాలుగారి యింటిలో నున్నారు.

—

శాసన సభలలో చేరి ఆందోళన

తిలకు స్వరాజ్య సంఘస్థాపన

మాలవ్యాగారు పూనాలో [illegible] జులై ౧౯ వ తేది [illegible] రాజ్యాంగ శాసనముల [illegible] శాసనసభలలో చేరి ఆందోళనసల్పు ఉద్దేశ్యముతో తిలకు స్వరాజ్యసంఘమును [illegible] యత్నము చేయుచున్నారు. [illegible] యన్. సి. కేల్కరు [illegible] ఆ సంఘముయొక్క యితర ప్రముఖులను [illegible] ఒకపత్రి [illegible]

[illegible] ఇండియా [illegible] శాసనసభలలో [illegible] విరోధముల [illegible] చేయుటకై పనిచేయును. [illegible]

—

పార్లమెంటులో
యిండియా విషయములు

జూలై ౧౭ వ తేదినాడు లండనులో పార్లమెంటు ప్రజాసభలో ఇండియా విషయములగూర్చి క్రిందివిధముగ సంభాషణ జరిగెను.

హేయిల్సుగారు—,,కలకత్తా పోలీసువారు అమెరికా దేశపు మోటారు సైకిళ్లను ఉపయోగించుచున్నారు. వారికి బ్రిటనుదేశపు సైకిళ్లను పంపుటకు యేర్పాటు చేయవలెను."

బట్లరుగారు:—,,నాకీ సమాచారము తెలియదు. విచారణ చేసెదను."

...గారు:—,,ఇండియాలో పత్రికలపైను, పోలీసువారి దౌర్జన్యములు, శాసనోల్లంఘనము వీటినిగూర్చి ఉద్యోగులయొక్కయు యితరులయొక్కయు అభిప్రాయములను తెలిసికొనుటకు యిండియా ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వములకు పంపిన ప్రశ్నావళికి వారిచ్చిన ప్రత్యుత్తరములను ప్రకటింపగోరెదను."

బ:—,,నాకిది తెలియదు. ఇండియా ప్రభుత్వమువారెల్లప్పుడు అన్నివిషయములను గూర్చియు రాష్ట్రీయ ప్రభుత్వములకు వ్రాయుచునేయుందురు. ఇంకను నిర్ధారణగా మీరు తెలిపినచో నేను విచారింపగలను."

దేవిడు గ్రెన్ఫెలుగారు:—,,భారతశాసన సభవారికి పరిశీలనాధికారము ముందు ఏర్పాటుతో ౧౮౭౮ నాటి నౌకాదళపు చట్టమును యిండియా ప్రభుత్వమువారు మరల సభలో పెట్టెదరా?"

,,బ:—నౌకాదళపు చట్టము నొకదానిని ఇండియా ప్రభుత్వమువారు ప్రవేశపెట్టగోరుచున్నారు. కాని భారతశాసనసభవారికి పరిశీలనాధికారము యియవలసిన ప్రసక్తి కలుగలేదు. మూడవ గుండ్రబల్ల సభవారి నివేదికలో తెలుపబడిన రీతిని అనుమున్నమునగూర్చి ప్రత్యేకముగా ఆలోచనలు జరుగుచున్నవి."

గ్రెన్ఫెలుగారు:—,,అండమానులో నిరశనదీక్షను బూనినవారి స్థితియెట్లున్నది?"

బ:—అచటి అధికారులతో ఆలోచించుటకును వారికి సలహాచెప్పుటకును ఒక ఆఫీసరు నచటికి పంపిరిగాని సరియైన విచారణ చేయుటకు వారిని పంపలేదు. ఆఆఫీసరు అండమానులవస్తుటనుగూర్చి వివరములు తెలియలేదు."

గ్రెన్ఫెలుగారు:—,,నిరశనదీక్షను గూర్చి ఇండియాలో ఆందోళనము కలిగినదిగాన ఆఆఫీసరు నివేదికను పంపియున్నచో దానిని ప్రకటింపగోరెదను."

బ:—,,నిరశనదీక్ష ముగిసినది. పరిస్థితులు చక్కగానున్నవి."

కర్క్వుడుగారు:—,,ఇండియాలో నిపుడు వెనుకటికంటె ఎక్కువశాంతి నెలకొన్నదని చెప్పుదను. మీరటు కైదీల కేసు విచారణ జరుగుచున్నపుడు వారలగెందరును వారు చెరసాలలోనే యున్నందున వారిని విడుదల చేసెదరా?"

బ:—వారుచేసిన అపీలు యిప్పుడు హైకోర్టులో విచారణ జరుగుచున్నది."

కర్క్వుడుగారు:—,,వీరి విడుదల చేయుటకు విషయమున ఉదారులగు ...గారు తమ పలుకుబడిని వినియోగింపవలెను."

సర్ ...గారు:—,,వీరిని యిండియా ప్రభుత్వమువారు నిలిపియుంచిరా లేక బ్రిటిషు ప్రభుత్వమువారా?"

బ:—,,వారిప్పుడు సంయుక్త రాష్ట్రీయుల ప్రభుత్వమువారి వశమున నున్నారు."

...గారు:—శ్వేతపత్రములోని సూచనల ప్రకారము యిండియా ప్రభుత్వపు చట్టము సిద్ధపరుపబడి అమలులోనుంచినచో, తమకు పింఛనులు సరిగా ముట్టవని సివిలుకోర్టులను సర్వీసు సివిలు ఉద్యోగులును గూడ చాల ఆందోళన పడుచున్నారు. ఇటీవలివరకును పింఛనులను ౧౦౦ కి ... ప్రకారము చెల్లించు పద్ధతిపై భీమాకంపెనీలవారు భీమా చేయుచుండిరి. వారిప్పుడు భీమా చేయుటకు నిరాకరించుటచే యీ గారణముచేతనైనగూడ పింఛనులు సరిగా నిచ్చుబడునని వాగ్దానము చేయగోరెదను."

బ:—,,భీమా కంపెనీలవారు నిరాకరించుచున్నారని నాకు తెలియలేదు. నేను మార్చినెల ౭ వ తేదీని చ్చిన ప్రత్యుత్తరమును చూడగోరెదను."

—

రాజకీయ నిర్బంధములు

చిటగాంగు మేజస్ట్రేటులకు అర్హముగల్గుటకు పొందు గారికి, రా-వ నూర్జారక్షిల్సు మిలిటరీ సేగుకెప్టన్ భావము ఇ నారు స్టీవెన్సన్ గారికిని, అజిల్లాలో ఇటీవల జరిగిన అల్లరుల నణచివేయుటలకు ప్రశంసార్హముగా సి. ఐ. ఇ. బిరుదమును సార్వభౌము అనుగ్రహించినారని పార్లమెంటులో ఇండియా మంత్రి జూలై ౧౩ నాడు ప్రకటించెను.

మైమన్సింగుకు గవర్నరు గారు రాదలచిరి. అందువల్ల ఆయన వచ్చునప్పటికి ఇంటి యజమానులెవరును తమయింట్లలోనికి అక్కర పాలినవారి నెవరిని చేరనియ్యరాదని ఉత్తరువు చేయబడెను.

కుమారస్వామి అనువాని కాంగ్రెసు వాలంటీయరు మా తె (మదరాసు)లో కొక యూనియను జాకును నిష్పంటించేసినందున జూలై ౧౧ నాటికి ఆ యువకుని ఎగ్మూరు చెంచిమేజస్ట్రేటు గారి యెదుట విచారణకు పెట్టుబడెను. కోర్టులో జాల క్రిందట ఇట్లే నేరముచే చెయొనర్చిన లోకనాథం అను నతని కూడ పైన చెప్పబడిన వాలంటీరుతోకూడ విచారణకు పెట్టబడెను. ఇతడు తన నేరము నొప్పుకొనెను. కుమారస్వామి ఆ జుర్మానా విధింపబడెను. మొదట చెప్పబడిన వాలంటీరు తన నేరము నొప్పుకొనలేదు. కాని అతడు నేరస్తుడే యని మేజస్ట్రేటు తీర్పునొసంగి రూ ౩౦ జుర్మానా విధించెను.

జూలై ౧౬ నాడు మైమన్సింగులో ౨౦ ఇండ్లను సోదా చేసిరి. ౩౦ మంది యువకులను అరెస్టు చేసిరి. వీరిలో ఇద్దరు పట్టభద్రులు. ఒకయింట్లో రివాల్వరు ఒకటి దొరకెను. ఆ వాజీ ఉద్యోగస్థుని కి చెందిన ఆయుధమునిది.

రామసింగు లైలుపురలో, మంగలోమహోపాధ్యాయ గార్గును ఒక సంవత్సరము కఠినశిక్ష కై రం జేసినేల రూప్యములను జుర్మానా చెల్లించవలెననియు, రామచంద్ర అనునతనిని ౫౦౦ జుర్మానా చెల్లించవలెననియు మేజస్ట్రేటు లక్ష్మీనుగారు తీర్పుచేసిరి. దీనిపై అపీలు కేయగా అదనపు మేజస్ట్రేటుగారు వారిద్దరిని వదలి పెట్టించిరి.

నిందితులనందరిని విప్లవ ప్రచారముకొరకు క్రి. ప్రొ. కో. ౧౧౦. సెక్షన్ క్రింద అరెస్టు చేసియుండిరి,

జూలై ౧౭ నాడు నానాసింగు అను నతడు హుగ్లీ తీరమున అరెస్టు చేయబడెను. అతనివద్ద పిస్టోలు ఒకటియును ౨౫ తోటాలును కలవు.

కలకత్తాలో ౫ ప్రాంతములందు పోలీసువారు సోదా చేసిరి. రాజకీయ హత్యాప్రయత్నములందు సంబంధముకల కొంతమంది బెంగాలీ యువకులు అరెస్టు చేయబడిరి.

డేరా ఇస్మాయిలుఖాను జిల్లా సెషన్సుజడ్జి పోయిన జనవరిలో జరిగిన జైలుదొమ్మికేసులో ౧౩ మంది నేరస్థులను మరణదండనయు, ౫ గురికి ద్వీపాంతరవాసమును విధించి, అయిదుగురిని వదలివేసెను.

మౌలానా అతవుల్లాషాబుఖారిగారికి అమృతసరపు మునిసిపాలిటీ సరిహద్దులను వదలకూడదని నోటీసు అందజేయబడెను.

రాజకీయ ఖైదీలు

సుబ్బారెడ్డిగారు బళ్ళారి జైలునుండి కొంతకాలము క్రితమే విడుదల కొంటిరి. వీరు బాల వ్యాధితో బాధపడుచున్నారు. వీరి స్వగ్రామమునకు పోలేక ఏ గ్రామమునకు పోయిరో తెలియలేదు.

పల్లవరపు ఎర్రన్న గారు, శ్రీ ప్రసాదరావు గారు, (జిల్లా గోదావరివారు) రాయవేలూరు జైలునుండి విడుదలకాబడి జూలై ౧౧ నాడు ఊరికి వచ్చిరి. [illegible] జైలులో ఎ. క్లాసుగా ఉన్నారు. [illegible] ౧౭ మందిని నెల్లూరు [illegible] యున్నారని చెప్పుచున్నారు.

గంజాంజిల్లా బరంపురములోని హిందూస్థాని సేవాదళ పత్రికను వైద్యముకొరకు పంపియుండిరి. ఆ సేవాదళమున్నను వెళ్ళిపోవుటకు ముందు సేవకు జూలై ౧౧ వ తేదీన విడుదలగుట్టిరి. ఇతడు కొంచెము ముందే వెళ్లి శరతులు లేక వదలివేయబడెను. ఇతడు ఆరోగ్యముగను క్షేమముగను ఉన్నాడు.

ఇంక కోయంబత్తూరు జైయిలులో మిగిలియున్న ఏకమాత్ర గంజాం ఆంధ్ర రాజకీయ ఖైదీ చాగంటి సుందర శివరావుగారు ఆరోగ్యముగను బలముగనే యున్నారట.

ఇండియా కార్యాలయపు అంచనాలు

కామన్సులో ఇండియా పరిస్థితులనుగూర్చి చర్చ

ఇండియా కార్యాలయపు అంచనాలనుగూర్చి కామన్సుసభలో చర్చించుచు సర్ శామ్యుయల్ హోరుగారు వైస్రాయిగారు మహాత్మునిజీవి నిరాకరించుచు వ్రాసిన ప్రత్యుత్తరమును సమర్థించిరి. శాసనోల్లంఘనోద్యమమునుపట్ల ప్రజాదరము సన్నగిల్లెను; గాంధిగారు ఉపవాసము ప్రారంభించిరి. కాంగ్రెసు అతిచిన్నమని ఈ యుద్యమమును అణచుటయే పరిస్థితులు చెప్పుచున్నవని హోరుగారనిరి.

[illegible]

విదేశీవస్తువుల బహిష్కారములో ఇప్పుడు భారతదేశములో జరుగుచున్న ప్రయత్నముల కలని విదేశవస్తువుల దిగుమతి [illegible] ధూరాకంతాయమూరు [illegible] హోరుగారు చెప్పిరి. [illegible] ప్రభుత్వమువారు ప్రోత్సహించిరి. ప్రభుత్వమువారు మరియొక కోటిరూపాయల పన్నును తగ్గించిరి.

భారతదేశపు పరపతియు ఆర్థికస్థితియు అభివృద్ధి చెందెనని హోరుగారనిరి.

బెంగాలున రాజద్రోహపూరితమైన ఉద్యమములను ప్రభుత్వమువారు జయప్రదముగ అణచివేయగలరని హోరుగారు సూచించిరి. ఈయుద్యమములను అణంపగ్గ ప్రేరేపించిన యుద్ధ మిలిటరీ యుద్యోగులకు సార్వభౌముడు బిరుదముల ప్రసాదించినట్లు తెలిపిరి. భారతీయ ప్రభుత్వము నిరంతరముగ ప్రవర్తించి ప్రతిపత్తిని పాద్రాశాంతుల నొనరింపగలిగియుండియు అమార్గము నవలంబింపకేరి. లాఠీ ఆర్డినెన్సుల మనసుంచి తమ భారతీయ మిత్రులతో సహకారభావమునే చూపుచుండిరి. ఉద్యోగీయుల కార్యదీక్షయు విశ్వాసపాత్రతయును ఎంతయు ప్రశంసింపదగియున్నవని హోరుగారనిరి.

లిమాండ్డును తగ్గింపవలెనని లాన్సుబరీగారు కోరుచు కాంగ్రెసు సభను తాము అణచివేయగలిగితిమని హోరుగారనరసులకు ఆక్షేపించుచు మాట్లాడిరి. కాంగ్రెసు ఉద్యమము అణగిపోలేదనియు సత్వరలో యీవిషయము ప్రభుత్వమువారికి తెలియకపోదనియు లాన్సుబరీగారనిరి. గాంధిగారికి సంపూర్ణ కామునంగ వైస్రాయిగారు నిరాకరించుచు పంపిన సందేశమును ఆక్షేపించుచు సప్రూజయాకరుగార్లు పంపియున్న యుత్తరమును చదివి, లాన్సుబరీగారు, హోరుగారు తమ యుధ్ధ్రిపాయము నిరంకుశమున పాశవికమైనదని చెప్పిరి. గాంధిగారికి వైస్రాయిగారు సందర్శన మొసంగుటయును విరాటు ఖైదీలను విడిపించుటకును సార్వభౌముని గోరవలెననిరి.

చర్చిలుగారు హోరుగారిని అభినందించిరి. వెడ్జివుడ్ బెన్నుగారికి తామిగివారలో ఒసగిన సలహాలనే హోరుగారనలందించి లాన్సు అభ్యాసలను నిలుపగలిగిరనియు, కొన్ని రాజ్యాంగ విషయములందును హోరుగారు తమ సలహాలనే యవలంబింపవలసి యుండుననియు ఘోషించిరి.

మరికొంత చర్చ జరిగినవెనుక లాన్సుబరీగారు లేచి గాంధిగారి విషయమై ప్రభుత్వమువారి వైఖరి మారవలసియుండెను. సంతాపమును తెలిపిరి. వైస్రాయిగారికి మహాత్ముడు పంపు తంతి సమాచారముపై ప్రభుత్వమువారు రాజీపడి సఖ్యమును చేకూర్చుటకు పూనుకొనవలెనని లాన్సుబరీగారు చేసిన యుపవాదనము నిరాకరింపబడెను.

H. E. H. THE NIZAM'S STATE RAILWAY

హి. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

నోటీసు

౧౯౩౩ నల్లగొండ ఉర్సుకై హైద్రాబాదు పెద్దరైలు స్టేషనునుండి నల్లగొండవరకు పోను రాను తక్కువచార్జి టిక్కెట్లు

జూలై ౨౪ సోమవారము మొదలుకొని ౩౧ సోమవారమువరకు (రెండురోజులుకలిపి) నల్గొండ ఉర్సు చూడబోవువారికి, హైదరాబాదు పెద్దరైలు స్టేషనువద్ద సాధారణముగా ౩వ తరగతిలో ఒక ప్రయాణమునకు చార్జి తో ఇంక అందులో సగముచెల్లించిన రానుపోనుకూడ ౩ వ తరగతి టిక్కెట్లు యివ్వబడును. అయితేను నల్గొండకు తగ్గింపు రేటున్న టిక్కెట్లతో వచ్చుప్రయాణికులకు మాత్రమే తగ్గింపు రేటుచార్జి యివ్వబడును. ఒప్పులకు తగ్గింపు టిక్కెట్లు హైదరాబాదు పెద్దరైలు స్టేషనులో హెడ్ బుకింగు క్లార్కుచే యివ్వబడును.

2. ఈరిటర్ను టిక్కెట్లు ప్రయాణికులకై బుకింగులోపోవుటకై నగు యివ్వబడును. నల్గొండనుండి పోవుటకు తిరిగి టిక్కెట్లు ఆ తేదీనాడు కొరకును. తిరిగి ప్రయాణమును ౧౯౩౩ ఆగష్టు ౧ వ తారీఖు మంగళవారములోగా ముగింపవలెను.

3 ౩ ఏండ్ల వయస్సుకు పైబడి ౧౨ యేండ్ల వయస్సుకు లోబడిన బాలురకు పైజెప్పబడిన తక్కువరేట్లలో సగమునకే టిక్కెట్లు యివ్వబడును

4 ఎట్టి పరిస్థితులలోగాని ఈ టిక్కెట్లకు చెల్లింపబడిన ఛార్జీలు తిరిగి యివ్వబడవు.

5. ఈ టిక్కెట్లను కొన్నవారు వతరగతికి కొందరో అందులో ప్రయాణము చేయవలసినదే కాని అంతకంటె పైతరగతులలో వారు చెల్లించినను ప్రయాణముచేయ వీలులేదు.

సికింద్రాబాదు — (ఆజ్ఞచేత)

తేదీ ౧౯ జూలై ౧౯౩౩ — చీఫ్ కమర్షియల్ మేనేజర్

కాంగ్రెసు తప్పక జయించును

మహాత్ముని నమ్మకము

పూనాలో జూలై ౧౫ వ తేదీ మహాత్ములు ప్రశ్నల మూడనే యేటవాలుగా [illegible] యుండిరి. ప్రియమైనవారు, అప్పుడైనవారు వీరిచెంతనే కూర్చుండి యుండిరి. ఉపవాసదీక్ష తదనంతరము ప్రథమముగా పత్రికా విలేఖరులతో సంభాషించిరి.

ప్రశ్న:—మీరు వెంటనే యిప్పుడేమిచేయ నిశ్చయించిరి?

జవాబు:—ఆశ్రమములోనున్న మిత్రులను సందర్శింపుటకు [illegible] పోవుచున్నాను. మరల శ్రీకృష్ణ జన్మస్థానమునకు [illegible] మానవిపక్షమున విచారము [illegible]. నేను కారాగారమునకు పోయినను వారికొన్నాళ్లు [illegible] నాకుతప్పదు.

ప్రశ్న:—వైస్రాయి ప్రత్యుత్తరముపై మీ అభిప్రాయమేమి?

జవాబు:—వైస్రాయి ప్రత్యుత్తరమువలన చిక్కులతో కూడుకొనిన విచారకరమగు పరిస్థితి యేర్పడినదని నా అభిప్రాయము. ప్రత్యుత్తరము.. అవలంబించుచున్న విధానమునకు నూతనముగా గోచరించుచున్నది. సత్యాగ్రహుల సాధనమునకు ప్రాధాన్యము. నాయకుల ముష్టాగోష్టి సమావేశము రహస్యముగా జరిగినది. అధికారికముగా ప్రకటన వెలువడలేదు. అనధికార రిపోర్టులు మాత్రమే పత్రికలలో ప్రచురింపబడినవి. వీటినే ఆధారముగా గైకొని రాజప్రతినిధి సంధి పరిష్కారమునకు [illegible] సంభాషణను గూడ అవకాశమీయకుండుట విచారకరమగు విషయము. ఈ సందర్భమున ప్రభుత్వము అవలంబించిన విధానము అసమంజసమని యే నా మతము. ఇట్టి పరిస్థితులలో గూడ అనధికారికపు [illegible] ప్రభుత్వ ఉన్నతోద్యోగులు ఆధారముగా గైకొనుట యింతవరకు వినియుండలేదు. అందుచే ఆత్మగౌరవాభిమానులగు హైందవుల కర్తవ్యము తెలుపతగ్గదే. ఆత్మవిశ్వాసమును విడనాడుటకంటె అధికమగు తలవంపులు నాకు గోచరించుటలేదు.

ప్రశ్న:—సమావేశ ముఖ్యోద్దేశమేమి?

ప్రత్యుత్తరం:—ఈ సమావేశము ముష్టాగోష్టి సమావేశమే. కాంగ్రెసు నాయకులు సంధకొఱకు ఆతురపడుచున్నారా, లేదా యను సంగతి స్పష్టముగా తెలుసుకొనుటకే యీ ముష్టాగోష్టి యేర్పాటైనది. దేశమందు జరుగుచున్న పరిస్థితులగూర్చి నాకేమియు సరిగా తెలియకుండుటచేతనే నేను ముష్టాగోష్టిలో పాల్గొంటిని. నాకు సలహాల నిమ్మనిమిత్తమే ముష్టాగోష్టి యేర్పాటైనది. స్వేచ్ఛగా నున్నందున ప్రస్తుత పరిస్థితులలో కర్తవ్యమును గూర్చి సలహా యొసంగమన్న నన్ను మిత్రులు కోరిరి. దేశమందున్న పరిస్థితులను సరిగా తెలుసుకొననిది సలహాలిచ్చుటకు వీలులేదు. నాయకులందరిని సమావేశపరచుటకంటె వేరు గత్యంతరము లేదు. సత్యాగ్రహమును చాలించవలెనని సమావేశమునందు అభిప్రాయపడలేదు. కాని గౌరవప్రదమగు సంధిపరిష్కారము [illegible] పక్షమున ఉద్యమమును చాలించుటకే ఆమోదించిరి. వైస్రాయి తిరస్కారమువలన కాంగ్రెసు తలవంపులతో కూడిన లొంగుబాటే శరణ్యము కాని, గౌరవప్రదమగు సంధికి ప్రభుత్వము ఇష్టపడుటలేదని స్పష్టపడుచున్నది.

నేను [illegible] స్యము కానవచ్చును. అదెట్లు ఎప్పుడనునది నేను చెప్పజాలను. అట్టి అవకాశము తప్పక సిద్ధించును. ప్రస్తుతము సంభాషణ యెంత యథార్థమో, అట్టిసంధి అవకాశ మేర్పడుటయు అంతే యథార్థమే.

ప్రశ్న:—ఉద్యమమును చాలించుటకు సమావేశములో అధిక సంఖ్యాకులు తమంతట తామే సమ్మతించిరా? లేక బలవంతముగ మీరు ఆమోదించిరా?

ప్రత్యుత్తరం:—బలవంతముగా ఆమోదించిరనుట సరియైన అభిప్రాయముకాదు. అట్టి అభిప్రాయమే సరియైనచో నేను చెప్ప [illegible] అసత్యమేమియు లేదు. ఉద్యమము [illegible] అధిక సంఖ్యాకులు సమ్మతించిరి. కాని ప్రభుత్వము కోరినది కనుక ఉద్యమము నా-లించవలెనని వీరు కోరలేదు. ప్రభుత్వ ప్రోత్సాహము చాలించినచో [illegible] చిక్కులను సమావేశము వారు ముందుగానే గుర్తించిరి.

ప్రశ్న:—కాంగ్రెసు భావి స్థితి ఎట్లుండును?

ప్రత్యుత్తరం:—అణేగారు త్వరలోనే ఒక ప్రకటన గావించెదరు. ప్రస్తుతము సమిష్టి ఉద్యమమును చాలించవలెనని వీరి ప్రకటనలో యుండును. నేను చెప్పినంతమాత్రమున నేనెట్టి రహస్యమును బహిరంగపరచుటలేదు. ఇట్టిచర్యకు కారణములు పెక్కుగలవు. అప్పుడు వాటినన్నింటినిగూర్చి నేను చెప్పనవసరములేదు. ప్రస్తుతము కాంగ్రెసు సంస్థలు జీవించియుండుటకు రహస్యముగా జరుగుచుండు చర్యలన్నిటినిగూడ చాలించవలెనని యే అణేగారు సలహానిచ్చెదరు.

జూలై నెలాఖరువరకు యిదివరలోని ప్రకటన ననుసరించి ఉద్యమ విరామవ్యవధి అటులేయుండును. నాకు సంపూర్ణ స్వస్థత చేకూరినను, వైస్రాయి సంభాషణా నిరాకరణమువలన పరిస్థితులు మారినను యీ విరామవ్యవధి మారదు.

ప్రశ్న:—మీరు మరల అఖిలభారత నియంత యగుదురా?

ప్రత్యుత్తరం:—ప్రస్తుతము నేను సామాన్య సలహాదారుడను. నేను పూర్తిగా ఎఱవాడ చెరసాల వెలుపలనున్నటుల నేను భావించను. తలవని తలంపుగా నావిడుదల లభించినది. విడుదలను మినహాయించిన అవకాశముగా గైకొనవలెనని నేను కోరుటలేదు. ఉద్యమవిరామ వ్యవధి పూర్తియైన తర్వాత యుండుగా ప్రభుత్వమునకు తెలియజేయునిదే శాసనోల్లంఘనోద్యమ కార్యక్రమమును మరల సాగింపను.

ప్రశ్న:—హరిజన ఉద్యమము సంగతి యేమిటి?

ప్రత్యుత్తరం:—నా జీవితమునందు హరిజనోద్యమము కొఱకే వినియోగింతునని [illegible] లనుంది భావించిరి. వారు నన్ను సరిగా గుర్తించలేదు. వారు తలచినదానికంటె అన్యాయముగలదో గూడ వారెఱుంగరు. [illegible] నా జీవితము విభజింపబడియుండలేదు. ఎట్టి విభాగములు లేక నా జీవితమంతయు ఒకే [illegible]. అందుచే ప్రాణసమానమగు హరిజన ఉద్యమమును విడనాడజాలను. నాచర్యలలో ఒకదానికొకటి పరస్పర సంబంధముండును. అందుచే తదితర సంబంధములన్నింటిని వదలుకొని ఒక హరిజన ఉద్యమమునే చేబట్టినయెడల అప్పుడు హరిజన ఉద్యమమునకే తీరనినష్టము సంప్రాప్తమగును. ఇంతేకాక, దినమునకు ౨౪ గంటలు హరిజనకృత్యమునందే నిమగ్నుడనైయుండజాలను. అటుల చేయవలెనని సత్యాగ్రహ ధర్మమును విధించలేదు. సత్యాగ్రహము నాజీవిత ఆదర్శము. అట్టి ఆదర్శము నెటుల త్యజింపగలను? సత్యాగ్రహము వలన శ్రీకృష్ణ జన్మస్థానము తప్పమ అందుచే పరిస్థితుల కనుగుణ్యముగా నాకు సాధ్యమైనంతవరకు అవకాశములను లోటురాకుండా హరిజనసేవ చేయుచుందును.

నేనివరలో వెలవిచ్చినటుల హరిజన ఉద్యమము సాగించుటకు అత్యంతమైన ఆత్మపారిశుద్ధ్య మత్యవసరము. ఆ విషయమున తదితర సాంఘిక, రాజకీయ సమస్యలకంటె హరిజనసమస్య అమోఘమైనది. ఈమధ్య నేనుచేసిన ఉపవాసదీక్షవలన యీ సంగతి బాగుగా స్పష్టమగుచున్నది. హరిజనసమస్యయందు నేనుచేయుచుండు కృషివలన తదితర సమస్యలపట్ల నాకెందు ఉత్సాహము, త్యాగమునకుమాత్రము [illegible] రాదు.

దేశీయసంస్థానములు

మంగ్రోలు సంస్థానములో కఠిననిర్బంధములు

జూలై ౧౧ం తేదీ మంగ్రోలు సంస్థానపు హుజూరు కార్యాలయమునుండి ఒకక్రొత్త ఉత్తరువు చేయబడినది. దానికి ౧౯౩౩ వ సంవత్సరపు నెం. ౩ ,,ధరావు'' అనిపేరు, భారత శిక్షాస్మృతియొక్క ౧౨౪ వ సెక్షనుబట్టి శిక్ష విధింపదగిన ఏ నేరముగాని, మంగ్రోలు సంస్థానములో అక్రమముగ జడిపించుటకు సంబంధించిన ఏనేరముగాని కాగ్నిజబుల్ చేయుటకు తగినదై జమానతు ఒప్పుకొనదగనిదై యుండగలదని ఈ ,,ధరావు'' శాసించుచున్నది. క్రిమినల్ ప్రొసీజర్ కోడులో ఏమున్నను ఈ శాసనమును అడ్డగింప జాలదని ధరావు విధించుచున్నది. ధరావు షేఖ్ హుసేన్, చీఫ్ కర్భారి, మంగ్రోలు సంస్థానముగారి దస్కతులతో పై ఉత్తరవు మంజూరు చేయబడెను.

అదే కార్యాలయము నుండి అదేరోజు ,,౧౯౩౩ వ సంవత్సరము నెం ౧ వ ఆర్డినెన్సు'' అనుపేరుతో మరియొక ఉత్తరువు చేయబడినది.

,,ఇపుడు ఉపద్రవసమయము సంప్రాప్తమైనది. అందువలన యిప్పుడు ప్రజల క్షేమమును కాపాడి అరాజకత్వము లేకుండ జేయవలెనన్నచో మంగ్రోలు ప్రజలలో పరస్పర ద్వేషభావము కల్గించుమాటలను నోటితో చెప్పుటగాని కాగితములలో ప్రచురించుటగాని కొన్నివిధముల బెదిరింపులను చేయుటగాని, ప్రజాశాంతికి భంగకరమైన సంఘముగా చేయుటగాని తగదని నిషేధించుటకు ఏర్పాటు అవసరమైనది గనుక హుజూరు దర్బారు ఈక్రింది ఆర్డినెన్సును తయారుచేసి అమలునకు తెచ్చుచున్నది.

౧. ఈ ఆర్డినెన్సును ,,౧౯౩౩ వ సంవత్సరపు ఉపద్రవ సమయాధికారముల ఆర్డినెన్సు'' అని వ్యవహరింప వచ్చును.

౨. ఇది మంగ్రోలు సంస్థానమంతటికిని వర్తించును.

౩. (అవతారిక) (ప్రియాంబిల్)లో చెప్పబడి నటువంటి పనుల వివరణము ౧౯౩౨ వ సంవత్సరమునకును ౧౯౩౩ వ సంవత్సరము జూలై నెలకును మధ్య అప్పుడప్పుడు బ్రిటిషిండియాలో ప్రయోగింపబడిన ఆర్డినెన్సులలోని వివరణమేయని తెలుపబడవలెను.

౪. అవతారికలో పేర్కొనబడినట్టి పనిని లేక పనులను చేయువాడుగాని చేయించువాడుగాని ౬ నెలలవరకు విధింపదగిన ఖైదుతోగాని జరిమానాతోగాని లేక రెంటితోగాని శిక్షింపదగును.

౫. ౧౮౯౮ వ సంవత్సరపు క్రిమినల్ ప్రొసీజర్ కోడులో ఏమున్నను సరే, ౪ —వ సెక్షను దృష్ట్యా శిక్షవేయు దగిన నేరము కాగ్నిజబుల్ చేయదగినదిగను జమానతుపై విడు

దఖలు ఒప్పుకొనవలెనవిగను ఉండగూడదనియు, ఆ కేరములోని విషయములను బ్రాంచిలో పాలిమెంటువారికి నివేదించిన కేవలపు ఏజెంట్ల ద్వారా తప్ప మరి ఏ విధముగాను శాస్త్రజ్ఞ చేయరాదనియు విధింపబడియున్నది

౬. మొదటిభాగములో జెన్సీ స్టేటువారు మరి కొందరు జెన్సీటుగారి ఈ అగ్రిమెంటుపు లోబడిన ఏ కేరమును గాని శాస్త్రజ్ఞ చేయకూడదను లేక విచారింపకూడదు.

౭ అవతారికలో వర్ణింపబడినట్టి ఉద్దేశ్యములను సాధించుటకై ఉపయోగింపబడునట్టి సాధనములను గాని, వస్తువులను గాని, మంత్రులు సంస్థానము వశముచేసికొని ఈ అగ్రిమెంటు అమలులో నున్నంతకాలము, తమ వశమునందుంచుకొనవచ్చును —దస్తకతు అల్లాఫ్ హుసేన్, చీఫ్ కార్యాధి మంత్రులు స్టేటు.

సంస్థాన ప్రజలసభ

జూలై ౧౩ వ తేదినాడు కచ్చి ప్రజాకీయపరిషత్తువారి యాజమాన్యమున బొంబాయిలో భారత స్వదేశ సంస్థాన ప్రజల బహిరంగ సభయొకటి జరిగెను. జమ్నాదాసు మాధవజీ మెహతాగారు అధ్యక్షతవహించిరి. పరిషత్తుయొక్క కార్యదర్శిగారు మొదట ఉపన్యసించిరి. జాయింటు పార్లమెంటరి కమిటీవారు స్వదేశ సంస్థానములతో కలిపి యావద్భారత దేశమునకు రాజ్యాంగ శాసనమును సిద్ధముచేయుచున్నారు. కనుక రాబోవు సంస్థాన ప్రజామహాసభయొక్క సమావేశము ఆవశ్యకమనియు, జూలై ౨౨—౨౩ తేదులలో బొంబాయిలో జరుగబోవు ఆ సమావేశమునకు అందరు తోడ్పడుటకుగాను ప్రచారము చేయుటయే ప్రస్తుత సభోద్దేశ్యమనియు కార్యదర్శిగారు వివరించిరి. జరిగిన మూడు సంవత్సరములలో ఇంగ్లండులో మూడు గుండ్రబల్ల సభలు జరిగియుండెను. అందులో బ్రిటిషుయిండియా ప్రజలును సంస్థానాధిపతులును, ఒకరితోనొకరు పోటీచేసికొని తమతమహక్కులనుసంపాదింప పోరాడిరి. అయితే నాలుగు కోట్ల సంఖ్యగల సంస్థానప్రజల విషయము విచారింపనే బడలేదు. ఈ నాలుగు కోట్లమంది దుఃఖములను తెలిపి రాబోవు రాజ్యాంగములో వారి హక్కులను కాపాడుటకు సంస్థానప్రజల అభిప్రాయములను అరాజ్యాంగ కర్తలముందు విన్నవించుట అవసరము అని కార్యదర్శిగారు చెప్పిరి

అక్బరదాస్ రావ్ జీగారుపన్యసించుచు బ్రిటిషు ఇండియాలో వారును సంస్థానాధిపతులనుగూడ తమ కష్టములను అలక్ష్యించబోవుటచే సంస్థాన ప్రజలస్థితి చింతాకరమైయున్నదనియు, ఇదంతయు ఏలయనగా లండనులో ఫెడరల్ రాజ్యాంగము సిద్ధమగుచుండగా తాము మాత్రము తమలో పోరాటములతో కాలము గడుపుచున్నామనియు, ఈ దుస్థితిని తీసివేయుటకు ప్రయత్నింపవలసినదనియు చెప్పిరి

శివదాసు చంపకలాల్ ఫక్కీరుగారు సంస్థానప్రజలకు చరిత్రలో పొల్చి సంస్థానాధిపతులను లొంగదీయుటకు మార్గములను చర్చించిరి. తుదకు ఇండియా ప్రభుత్వమువారి ఒత్తిడిని ఎక్కువచేసి సంస్థానాధిపతులను లొంగదీయుటయే ఎక్కువ లాభకరమైన మార్గమనిరి. హిందూ సంస్థానాధిపతుల దుష్పరిపాలనమును ప్రపంచమున కంతటికిని చాటుచు మహమ్మదీయ సంస్థానములలోని దుష్పాలనను గూర్చి ఏమియు చెప్పబడుట లేదనియు, సాంఘికైకమత్యమును భంగపరచుట మహాసభకు తగదనియు ఫక్కీరుగారు చెప్పిరి.

మణిశంకర త్రివేదిగారు శివదాసుగారి వాదమును ఖండించిరి. సంస్థాన ప్రజా మహాసభవారు హిందూ మహమ్మదీయ సంస్థాన భేదమును పాటించుట లేదనియు, యింతవరకు యిండియా ప్రభుత్వమువారికి సంస్థానప్రజల కష్టముల విషయమున ఒత్తిడి సమయము వొరకిన ప్రదేశం కల్పింపబడుచునే యున్నదనియు, చెప్పి మహాసభయొక్క బలమును ఎక్కువచేయుటకు అందరును తోడ్పడవలసినదని కోరిరి.

అఖరున అధ్యక్షులు ఉపన్యసించెను. మహాసభ జాతిమతభేదములేకనే పని సాగింపగలదని చెప్పెను. ఇప్పుడు మనము మహాసభ ద్వారా మన అభిప్రాయములను తెలుపుటను. త్వరలో పార్లమెంటు యెదుట పెట్టబడబోవు రాజ్యాంగ శాసనములో సంస్థానప్రజల కోరికలను చేర్పించుటకును ప్రయత్నింపవలసి యున్నది.” అని వారు ముగించిరి.

మ. ఘ. వ. నిజాంసంస్థానపు రైల్వే

ప్రకటన

హైదరాబాదు పెద్దలైను స్టేషనునుండిభువనగిరికిని
భువనగిరినుండి నల్గొండకును ౧౯౩౩ నల్గొండ
ఉర్సు చూచుటకు పోనురానుతక్కువచార్జిటిక్కెట్లు

౨౨-౬-౧౯౩౩ తేదిగల ప్రకటన సందర్భములో ఈవిషయమును గమనింపగలరు. జూలై ౨౮ మొదలుకొని జూలై ౩౧ వరకు భువనగిరినుండి నల్గొండకును మరల నల్గొండనుండి భువనగిరికిని తక్కువచార్జిబస్సు టిక్కెట్టు సాధారణమైనప్పటివలె హాలీ రూ ౨-౧౨-౦ గాక హాలీ రూ ౨-౮-౦ లు అగును.

2. 3 ఏండ్ల వయస్సుకుపైబడి ౧౨యేండ్లవయస్సుకు లోబడిన బిడ్డలకు బస్సులపై ఈతక్కువ చార్జీలు ఒప్పుకొనబడవు. వారికి పెద్దవారివలెనే పూర్తి తగ్గింపుచార్జి, అనగా, హాలీ రూ. ౨-౮-౦ యివ్వబడును.

సికంద్రాబాదు తేది జూలై ౨౧,౧౯౩౩	(ఆజ్ఞచేత) చీఫు కమర్షియల్ మేనేజరు

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ ఆషాఢ బ॥ 30
శ నివారము

ఆశ్చర్యము లేదు

ఆఖరుకు అనుకొనియుండినట్లే జరిగినది. మొన్న మొన్ననే తమ అర్జీనెన్నుల చెదరింపులతో ప్రస్తుతము జయముపొందినట్లు కనబడుచున్న ఇండియా ప్రభుత్వము కాంగ్రెసువారితో సంధిగై రాయబారములకు ఒప్పుకొనునని ఎవరును అనుకొనియే యుండరు. అసలు పూనా తిలకు మందిరములో సభజేసిన కాంగ్రెసునాయకులైనను అట్టి ఆశకు తమ హృదయములలో తావిచ్చి యుండరనియే మానమ్మకము. పత్రికలలో తిలకు మందిర మహాసభయందు గాంధిగారు చెప్పినవని తెలుపబడిన అభిప్రాయములు నిజముగా గాంధిగారివే యగుచో, మహాత్ముడుకూడ ఏదో గొప్ప ఆశతో సంధిదౌత్యమునకు దిగినట్లు కనబడదు. నిజమైన సత్యాగ్రహి ఎప్పటివానికి పోరాటము ముగియకమునుపే వారు ఏదో చెప్పుటకు వచ్చిరో యనుట తెలియకున్నది యని నాయకుల సభలో మహాత్ముడు వచించెనట. తర్వాతకూడ పత్రికలకుపాలకులుగాక మహాత్ముని పనుపుమననే వ్రాసికొనబడి ప్రకటింపబడిన మహాత్ముని వాఙ్మూలములును ఈ భావమునే స్థిరపరచుచున్నవి.

ఫలితము అనుకొన్నదే అయినను, క్రొత్తది కాకపోయినను, చింతమాత్రము తప్పదు. రెండవ గుండ్రబల్ల సభముగించి గాంధిమహాత్ముడు ఇండియాకు వచ్చినప్పుడు రాజప్రతినిధిగారు విలింగ్డను ప్రభువుగారితో గాంధి—ఇర్విను ఒడంబడికను సరిగా అమలుపరచు విషయమునుగూర్చి రాయబారము చేయగోరగా ఆకోరిక నిరాకరింపబడెను. అప్పుడే భారతీయుల హృదయములను స్వపరిపాలనానుకూలమగు రాజ్యాంగము ఇవ్వబడునాయను సంశయము కలిచివైచెను. ఇప్పుడుకూడ సంధి నిరాకరణవలన యిండియాప్రభుత్వము ఆసంశయములను బలముచేసినది. ఇంగ్లండులో లేబరుప్రభుత్వము అధికారమును చెలాయించుచుండినప్పుడు గాంధి—యిర్విను ఒడంబడిక కుదురుటయు, అక్కడ కన్జర్వేటివు ప్రభుత్వము అధికారపు పగ్గములను చేకొనగనే ఇండియాలో ఏదోసాకుచే అర్డినెన్సు లుదయించి వాటినిరిసివేయించు విషయమును సంభాషింపగోరినవారి రాయబారముకూడ నిరాకరింపబడుటయు చూడ స్వపరిపాలన కలుసంశయమైనను యిప్పటికో వచ్చు ఆశ భగ్నమైనదనియే చెప్పవచ్చును. అందరికిని ఈ సత్యము గోచరించి వెప్పినదియు, అయితే యిప్పుడు జాయంటు సెలెక్టుకమిటీద్వారా యిచ్చినదానికి దొరకనిదానిని సంపాదింప జూచువారు మరేమియు చేయజాలకయే లండను పోయియున్నారనియు మా ఊహ.

అట్లుగాక వాదవశాత్తై ప్రభుత్వమువారు నిజముగా స్వరాజ్యము నిచ్చు మెయలయిన శ్రద్ధాళుతులై యున్నారనియే ఒప్పుకొందము అట్లైనచో ఎందుకీ పంతము! ఆశ్వేతపత్రమునందు యథార్థ స్వాతంత్ర్యమునిచ్చునట్టి రాజ్యాంగమునే వ్రాసియుండరాదా? ఈజాయంటుకమిటీ తీరుతుమేం, దుకు ప్రజలకు అధికారమునిచ్చు రాజ్యాంగమును శ్వేతపత్రములో చూచిన మఱునాడే కాంగ్రెసు శాసనోల్లంఘనమును ఎవరును చెప్పకమునుపే దూరముగా నిరసించి యుండెడిది ఎంతఅక్రమసంఘమని దూషింపబడినను కాంగ్రెసుయొక్క ఉద్దేశ్యము భారతదేశప్రజలకు స్వపరిపాలనాసుఖమును సమకూర్చుటయే. భారతదేశమందలి వివిధనాయకులకు సర్వులకు సమ్మతమైన అభిప్రాయములును కొందరికి సమ్మతమైన అభిప్రాయములును యిప్పటికే అనేకపర్యాయములు బ్రిటిషు ప్రభుత్వమునకు తెలుపబడి యున్నవి. బ్రిటిషు ప్రభుత్వమునకు భారతదేశమునకు నిజముగా స్వాతంత్ర్యము నిచ్చుటయందు శ్రద్ధయుండినచో, మొత్తముపై వివిధభారతీయ నాయకుల చిన్న చిన్న భేదములను తొలగించి దానిని సంతృప్తి పరుపగలిగిన సూచనలు శ్వేతపత్రమందు ప్రత్యక్షమైయుండవలసినవి. ఇప్పుడో మహాత్ముడు శ్వేతపత్రము తక్కిన భారతీయ నాయకులకేయిష్టము కాకపోగా కాంగ్రెసుకెలాగున యిష్టమగును అని చెప్పవలసి వచ్చినది.

ఇంకొక విషయముగలదు. శ్రీ సెసుజర్నలు ప్రస్తుతసంధిదౌత్య నిరాకరణము ఇండియా ప్రభుత్వమువారి యిష్టముతో జరిగినదా లేక బ్రిటిషుప్రభుత్వమువారి ఒత్తిడివలననా అను విషయమును విమర్శించుచు బ్రిటిషు ప్రభుత్వమువారే మహాత్మునితో సంధిభంగమునకు కారణమని నిర్ధారణచేయుచున్నది. అయినను విలింగ్డను ప్రభువుకూడ అభంగమునకు యిష్టపడక పోలేదను సూచనను మే మంగీకరింపజాలము. విలింగ్డనుకు యిష్టమున్నను లేకున్నను బ్రిటిషు కన్సర్వేటివు ప్రభుత్వమునకు లొంగకుండిన ఇంగ్లండుకు పిలిపింపబడును. ఇండియామంత్రిగారు ఇట్లుచెప్పియున్నారు గనుక శాసనోల్లంఘనము మాననివారితో సంధిమాటలులేవు అని ఇండియాప్రభుత్వము వారు నుడువుటయే బ్రిటిషుప్రభుత్వముయొక్క ఒత్తిడిని సూచించుచున్నది. లండనులో ఇపుడు ఇర్వినుగారి తెరచాటుమాటలు, పక్కాకన్జర్వేటివే. అయినను రెడ్డివుడు బెన్నుగారి క్రిందగాంధి యిర్వినుసంధి కినమ్మరింప వలసివచ్చెకదా. కాబట్టి ఎన్నెన్ని ముఖ్యవిషయములుగలవో అన్నిటియందును బ్రిటిషుప్రభుత్వమువారు ఇండియా విషయములలో ఐకమత్యము కలిగించుకొనక తమపంతమునే నిగ్గించుచున్నారేగాని, Man—on the—spot theory (శ్రీ రాయిగారి యిష్టమేసనాతయు అను వాదనలో సత్యము విశేషమున్నట్లు లేదు.

ఏది ఎట్లున్నను ఒకటిమాత్రము ఈ మధ్య జరిగిన కాంగ్రెసు నాయకుల సభవల్ల మరియొక పాఠి రుజువు అయినది. ఈమధ్య శాసనోల్లంఘనోద్యమమునిష్ఫలమైనదనియు, అందువల్లదానిని ఆపివేసి మరియొక విధానమును వెదకవలసియుండుననియు కొందరు నాయకులు చెప్పసాగిరి. మరి కొందరు గాంధిగారి నాయకత్వము సరియైనదికాదని దూషించి యుండిరి. దీనివలన తిలకుమందిర సభలో గాంధిగారు రాజప్రతినిధిగారితో సంధికై రాయబారము చేయుటకు అనుమతి యొసగబడదని ఊహలుచేయబడెను గాంధిగారి నాయకత్వముకూడ నిరాకరింపబడునేమోయని అనుమానింపబడెను ఇపుడంతయు నిశ్చితమైనది గాంధిమహాత్ముని వివేకయుక్తమగు సూచనలను ఒప్పుకొనని వారెవరును కనబడలేదు. గాంధిమహాత్ముడు దౌర్జన్యములను ద్వేషించు మహోదయాపురుషుడు అట్టివారికి కాంగ్రెసు అంతయు దౌర్జన్యమునుపార ద్రోసి లొంగుచున్నపుడు భారతీయులకును ప్రభుత్వమునకును అనుకూల్యము నేడుగాకపోయిన రేపైనను సిద్ధము.

ప్లేగు నివారణ: ఒకరికి జవాబు

౧౯౩౩ మే ౩ వ తేదివాటి హైదరాబాదు బులెటిను పత్రికలో „ప్లేగు నివారణ ప్రచారము" అనుశీర్షక క్రింద ఒక జాబు ప్రచురింపబడినది. ప్లేగును అరికట్టు ఉపాయములను గూర్చియిచ్చిన దీప సహాయోపన్యాసములు వ్యర్థమనియు, ఎలుకలను చంపుయత్నము అలస్యముగా చేయబడెననియు, ప్లేగు శిబిరములవల్ల మేలుకల్గుటకు బదులు కీడే కల్గినదనియు ఆజాబులో చెప్పబడియున్నది. ప్రభుత్వమువారు ప్లేగునువారించి చేయుటకు శాస్త్రీయమైన పరికరము లన్నిటితోను ప్రత్యేకముగ నొక ఆఫీసును పెట్టవలెనని అందు సూచింపబడెను. ఈజాబునిండి అతిశయోక్తులును అసత్యోక్తులును ఉన్నవి. వాటివలన ప్రజల హృదయములలో దురభిప్రాయ మేర్పడగలదు.

చూడగా ప్లేగు కమిషనరుగారి ఆఫీసు ౧౩౩౯ ఫసలీ నుండి ప్రత్యేకమైన ఆఫీసనియు, అది సఫాయివారిచే గాక వైద్య, ఆరోగ్యశాఖవారిచే విచారింప బడుచున్నదనియు ప్రస్తుత విలేఖరికి తెలిసినట్లులేదు. ఈఆఫీసుయొక్క పనికి శాస్త్రీయపరికరములన్నియు గల లాబొరెటరి యొకటి సహాయముగానున్నది. అది చూడదగినది. మ. ఘ. వ. ప్రభువుగారి అనుమతివలన కొన్ని ఏండ్లనుండి ఒక ప్లేగుకమిటీ పనిచేయుచున్నది. అది ప్లేగు పుట్టుటకు పూర్వమును తర్వాతను ప్లేగును అడ్డగించు ఉపాయములకు కావలసిన ఖర్చులను మంజూరు చేయుచుండును. చాలతొందరగా కావలసిన ద్రవ్యమును మంజూరుచేయుటకై ఒక సబుకమిటీ గలదు. అది ప్లేగు కమిషనరు గారుప్రతిపాదించు సూచనలను చర్చించుటను అప్పుడప్పుడు కూడుచుండును.

ప్రజలకు జ్ఞానము నిచ్చుటకు సాధనములు దీపములసాయముతో ఉపన్యాసములు మాత్రమేగాదు ప్రతిసంవత్సరము స్పెషల్ ప్లేగు ఆఫీసరు ఆవశ్యకమైన కరపత్రములను యితర ప్రచురణములను పంచిపెట్టుచున్నారు వారు సివిలు సర్జను హోదా గలవారు వారు వారి స్టాఫుతో కలిసి సదిసంవత్సరమంతయు ప్రచారము చేయుచుందురు ఈమధ్య యిట్టి దీపపు ఉపన్యాసములునుసివిమా ఉపన్యాసములును గూడ చేర్పబడినవి ప్లేగు నివారణోపాయములు నగరమందేగాక చుట్టుప్రక్కల పల్లెలలోను అవలంబింప బడుచున్నవి ౧౩౪౧ వ ఫసలీలో నగరమందు ౪౯ చోట్ల దీపపు ఉపన్యాసములు ఏర్పాటు చేయబడెను అన్ని ఉపన్యాసములగూర్చి స్థానిక పత్రికలలో ప్రకటనలు చేయబడెను సొప్పు చయింపునియు ప్లేగుకబోనలు ఏ రసెవిడను అదుగువారు ఎవ్వరుగుటయో యిందరకు ఒకని ప్రచారముయొక్క జయమునకు తార్కాణము.

(సమాచారము)

స్థానిక వార్తలు

మాతృభాషలో సహకారవిద్య

సహకారోద్యమాభివృద్ధికై తెలుగు, మరాఠీ, కన్నడి భాషలలో సహకారవిషయమును పాఠములను వ్రాయించి విద్యాశాఖలో ఉపయోగించుటకు ఆశాఖలో డైరెక్టరు ఏర్పాట్లు చేసినారు. —— బులెటిను

సవరణ

మెహిదీగారి అధ్యక్షోపన్యాసము ఔరంగాబాదు సహకారసంఘ మహాసభలో చదువబడెను. అందులో ౪ శాక్తి మున్సిపులు కొద్దికాలముక్రింద సహకారోద్యమమునకు దూరముగ నుండిరని చెప్పబడెను. అనగా ఇప్పుడు వారు కూడ ఆయుద్యమము నాదరించుచున్నారన్నమాట అని బులెటిను సవరించుచున్నది.

—

ఆత్మహత్య

సికింద్రాబాదు జేమ్సువీధిలో వి. కె. ముదలియారు అనువారి షాపులో కొలువుచేయు రాజారాం ముదలియారు గత ఆదివారమునుండి కనబడకపోగా పోలీసువారికి తెలియజేయబడెను. వారు శవమును సెంద్రల్ మార్కెట్టు సమీపమునందొక బావిలో తేలుచుండగా చూచిరి. ఓర్వరాని కడుపునొప్పిబాధ ఆత్మహత్యకు ప్రేరించినట్లు ఊహింపబడుచున్నది.

—

విషాదము

మా. ఘ. వ. నిజాం ప్రభుత్వమునందు పోస్టుమాస్టరుగ వరలుచుండి చాలించుకొనిన ముహ్యుద్దీను గారు జూలై ౧౫ నాడు సాయంకాలము ౭ గంటలకు ఆబ్కారీశాఖా కార్యదర్శిగారిని చూచుటకై మోటారులో వచ్చినప్పుడు వారికి కొంచెము కష్టమేర్పడెను. అది యెక్కువయై హృదయవ్యాధిచే కొంచెసేపటిలో వారి ప్రాణమే పోయెను. వారిభార్య వచ్చిన వెంటనే శవము కారులో తీసికొనిపోబడెను.

వీరి సేవలను గుర్తించి నిజాం సర్కారు వారికి నెలకు ౧౩౫ రూపాయల పెన్షను ఇయ్యబడును.

—

హనుమకొండ ఉస్మానియా గ్రామాయేట్ల సంఘము హైదరాబాదు సంఘముతో చేరుటకు తీర్మానించుకొనెను.

—

౧౩౩౯-౪౦ వ సంవత్సరమునకు నిజాం కాలేజీయొక్క ఆంధ్ర సారస్వత సంఘమునకు కె. సీతారామయ్య, యం. ఏ. గారు అధ్యక్షులుగను, యం. రామమోహన్, యమ్. భాష్యాచార్య గార్లు కార్యదర్శులుగను యస్. ఆర్. మధుసూదన బి. ఏ. గారు కోశాధికారిగాను ఎన్నుకొనబడిరి.

ఈసంఘముయొక్క ప్రారంభోపన్యాసము కన్నిభావన్ నారాయణశాస్త్రి గారిచే జూలై ౨౬ వ తేదీనాడు యియ్యబడును. కె. సీతారామయ్య గారు అధ్యక్షతవహింతురు.

మోసగించినందుకు శిక్ష

ఆలివర్ అను ఆంగ్లోఇండియను కెప్టెన్ జె. ఏ. హేర్కాష్టుగారిని తాన్ జె. వి. విల్సన్ ఫెర్నాండెజ్ అను పేరుతో మోసపుచ్చి రూ ౧౦౦ వరకు కాజేసినను నేరమునకు సికింద్రాబాదు రెసిడెన్సీ మేజిస్ట్రేటుగారు ఆయనకు ఒకరోజు ఖైదును రూ ౫౦ లు జుర్మానాను, అది చెల్లింపనిచో మూడు నెలల కఠినఖైదును విధించెను.

—

పాలస్తయిను గ్రాండ్ ముఫ్తిగారి రాక

[illegible] తక్కిన పాలెస్తయిను [illegible] జూలై ౨౫ వ తేదీన [illegible] దిగెను. నవాబు ఫకీర్ యార్ జంగు బహాదూరుగారును, ఖాజీ నవాబు ఖాజీయార్ జంగు బహాదర్ గారును సేవమకుమన్మి ఆమినముద్దీగారిని సత్కరించిరి. విద్యార్థులును ఇతరులును కూడ చాలమంది వచ్చిరి.

—

ఖాస్గీ ప్లేగు శిబిరాలు

"సుభైదక్కన్" పత్రికలో కొన్ని రోజులక్రింద ఖాస్గీ ప్లేగు శిబిరాల ప్రమాదకర స్థితియను గూర్చి క్రిందటి ప్లేగు కమిషనరుగారి శాఖ చేయుపని వ్యాఖ్యానము చేయబడెను. ఖాస్గీ ప్లేగు శిబిరముల విచారణ కమిషనరును సంబంధించినది కాదనియు, కావుననే ఆ విచారణకు అధికారులైన సఫాయి వారికి విషయము తెలుపబడుచున్నదనియు మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి ప్రకటనయొకటి తెల్పుచున్నది.

—

రాకపోకలు

మురుగు కాల్వలను విచారించు ప్రభుత్వశాఖలో కార్యదర్శియగు ఆలన్ అలీ ఖాన్ గారు త్వరలో నేత్రచికిత్సకై బొంబాయి వెళ్లుదురు.

పూనానుండి సరోజినీదేవి జూలై ౧౯ నాడు నగరమునకు వచ్చినది.

గౌ॥ ప్రధాన న్యాయమూర్తి నవాబ్ మిర్జా యార్ జంగ్ బహాదర్ గారు ౧౩౪౮ ఫ. మహాశేవర్ ౧౪ నాడు మెదకు ఎల్లారెడ్డి కోర్టులను తనిఖీచేసి ౧౫ వ తేది తిరిగివచ్చెదరు.

—

ఉద్యోగ విషయములు

వరంగల్లు సెషన్సు జడ్జీగారు మౌల్వీ గజియుద్దీన్ సాహెబ్ గారు జిల్లాకోర్టుల ఇన్స్పెక్టరు జనరలుగా నియమింపబడుదురని తెలియుచున్నది.

రెగులర్ ఫోర్సెస్ కమాండరగు మేజర్ జనరల్ నవాబ్ ఉస్మాన్ యారుద్దౌలా బహాదర్ గారి ఉద్యోగకాలము ౧౩౪౩ ఫ. అజూరు ౫ వ తేదీనుండి మూడేండ్లు చేయబడినది.

... మునిసిపల్ పరిశ్రమల శాఖలో కార్యదర్శియగు నవాబ్ రాయేస్ జంగ్ బహదర్ గారును, గులాం అలిమహమ్మద్ గారును, వ్యవసాయశాఖయొక్క డైరెక్టరగు నిజాముద్దీనుగారును జూలై ౧౭ వ తేది సిమ్లాలో రాజప్రతినిధిగారి విందులో ఆతిథ్యము పొందిరి.

నల్గొండజిల్లా పోలీసు సూపరింటెండెంటగు మౌల్వీ మహమ్మద్ జలాలుద్దీను గారి ఉద్యోగకాలము మరి రెండేండ్లకాలము పెంచింపబడినది.

సుంకముల శాఖలో అసిస్టెంటు డైరెక్టరగు మౌల్వీ మొయినుద్దీన్ సాహెబ్ గారికి జూలై ౨౨ వ తేది నుండి ౬ నెలలు సెలవు ఇయ్యబడినది.

లెఫ్టినెంటు కర్నల్ సయ్యద్ అహమ్మద్ గారికి ౧౩౪౪ సెప్టెంబరు ౪ వ తేదినుంచి రూ ౫౦ లు గ్రేడు అలవెన్సు మంజూరి చేయబడినది.

పల్లెటూరి ప్రజల నివేదనము

కరీంనగరము

కరీంనగరు హాస్పిటల్ డాక్టరు సా॥గారికిపైని అను గ్రహము లేదనియు, కొన్ని గ్రామములలో రియాయితులు చూపు లకు కైలు కరారు అయినందువలన మోటలు పెట్టి వీలులేక పోగా పరంపోకు గుట్టలన్నియు కొట్టింపబడినవియు, అప్పుడు గిర్దావరు సాహెబుగారు అది సర్కారువారికి కలదనుచు రద్దుచేసికొని పోనిచ్చుటలేదనియు, అందువలన కష్టములు చున్నవనియు ఒకరు వ్రాయుచున్నారు. ఇందులో సత్యమెంతో అసత్యమెంతో తెలియదు.

వరంగల్లు

సహకార కేంద్ర బ్యాంకు

హనుమకొండ సహకార కేంద్ర బ్యాంకువారు పి. డబ్ల్యు. డి సూపరింటెండింగు యింజనీరు గారి ఆఫీసు ఎదుట సొంతభవనము నొకదానిని నిర్మింప మొదలిడినారు. ఈ భవనము పొడవు ౧౨౫ అడుగుల ౬ అంగుళములుండును. అందులో ౩౦౦ మంది ఆసీనులై కూర్చుండ వీలగునంత హాలు ౬౦ అడుగుల పొడవును ౪౫ అడుగుల వెడల్పును గలది ఒకటియుండును. ఇంకొక హాలు ౧౫౦ మందికి చాలినట్లు ౪౫ అడుగుల పొడవును అంతే వెడల్పును గలదై యుండును. ఈ రెండు హాలులమధ్య ఒక చెక్క అడ్డము వేయబడి యుండును.

ఆరంగ్యాస్వామి దొరగారు:—

పోలీసుల జైళ్లశాఖలో డైరెక్టరు జనరలగు ఆరంగ్యాస్వామి దొరగారు తనిఖీ సంచారము చేయుచు జులై ౧౫ నాడు సాయంకాలము హనుమకొండకు వచ్చిరి.

హనుమకొండ భారత క్రైస్తవసంఘము కాన్వెంటుస్కూలు నొకదానిని ప్రారంభించినది. దీనికి ఖర్చు ప్రత్యేకము గ చందాలవలన వసూలు చేయబడును.

బుకెటీను—

మాణిక్యనగరులో శ్రావణము

కలియుగ ధర్మావతార శ్రీసద్గురు మాణిక్యప్రభువుగారి దయచే మాణిక్యనగరునందు శ్రావణములో పురాణ పాచనము, భజనలు వేదాంతోపన్యాసములు. ఇతర శాస్త్రోపన్యాసములు జరుగును. జనులు ఈ అవకాశమును పాల్గొనవలెను.

దొంగల గడబిడ

(స్వకీయ విలేఖరి)

ఈ భువనగిరియందు నెలరోజులనుండి దొంగలభీతి ఎక్కువగా నున్నది. ఒక్కనాడు (౧౧) ఇండ్లకు కన్నము వేసిరి. ఆనాటిరాత్రి ప్రజలు లాంతర్లు చేతులయందుంచుకొని దొంగలు, దొంగలు, జాగ్రత్త జాగ్రత్త యని వీధులవెంట తిరిగిరి. ఆనాటినుండి పోలీసువారు కొందరు జాగ్రత్తగా రాత్రులందు నిద్రపోకయే వీధులవెంట పనిగెత్తుచుందురు. ౮—౭ రాత్రి కొండపల వంటశాలపైన కోమటి ఇంటిపైన పెద్దరాళ్లు పడెనట. ప్రాథమికముగా ఇల్లోపైన రాళ్లుపడుట అంటే కష్టమైన దొంగతనములు ఏదో యొకవైపు జరుగుచునే యుండునట్లు. ఆనాడు వారు భయపడి కుహానలతో గాలిదెబ్బలు కొట్టిరట. అనప్పుడు విని పోలీసులువచ్చి కుహానల వెదకి నాశ్యనని తెలిసికొనిరట. దొంగలమాత్రము పట్టుబడలేదు. ప్రజలింకను భయముతోనే యున్నారు.

అచ్చంపేట (నిజాంసాగరు)

ఈ గ్రామము, చవుడుభూమిపై లేక సుమారు ౪౦,౫౦ అడుగుల యెత్తైన గుట్టపై యున్నది. ఇది పురాతన గ్రామమైనను జలాధారములు లేక గ్రామ పరిసరమున నున్న చిన్న చెరువు నాధారము చేసుకొనియున్నది. ఇచ్చటికి నూతనవ్యక్తి వచ్చి పురప్రవేశము చేయవలెనన్న కడుదుర్లభము. గ్రామమధ్యమున నేగాక, గృహాంతర్భాగములును శిలామయములై యున్నవి. కొన్ని గృహములను మలిచి పోవుటయే దుర్లభమైన త్రోవలుమాత్రమున్నవి. ఇట్లు ఉన్నతరాల ప్రదేశమున కూప ములుండుటకుగూర్చి తెలుసుకొన నవసరములేదు. ఎంతో శ్రమకోర్చి బండలు బద్దలుచేసి కొందరు త్రవ్వగా చివరికది ప్రతిఫలమగుటచే, నిరుత్సాహులై తదితరులా ప్రయత్నము నే మానుకొనిరి. ఉత్తములు కాను బాగుండిన సరిక దాయని యెంచక సహచరులగూడ జన్మకేతురనుటకు సాక్షముగా యుటపాగరంబు చెందనుండుటచే పాలితుల దృష్టికి లోనగుట తటస్థించినది. అంత దయామయులగు, అవ్వల్ తాలూకు దారుగారు గ్రామమంతయు, పాదచారులై తిరిగి. ప్రజల కష్టములు వారిహృదయమును కరగింప, గ్రామ ముఖ్యవీధులు సాగర నదులకు గలియునట్లు పాషాణములబాటద్రోలి చక్కని రస్తాల నేర్పరచ నాజ్ఞయిచ్చుటయేగాక వెంటనె పనిచాలా చేయించిరి,

ఈ గ్రామమునకు పానీయములనిచ్చు చిన్న చెరువుపై నుంచి సాగర కాలువలు పారుటచే దీని యవసరములేక దీని లోపలిభాగముకూడ సేద్య మొనరించుటకు, చెరువును భిన్నమొనర్చిరి.

ఇందుచే భావిసౌఖ్యమున్నను, పానీయము లేకుండుటచే, యెట్టిసౌఖ్యము నిష్ఫలమగుటచే యిదియే తీరని కొరతగా నున్నది. మన శ్రీ అవ్వల్ తాలూకుదారుగారగు శ్రీ మహమ్మదు బేగు సాహెబుగారిని ప్రార్థించగా బావికి తగినఏర్పాటు చేతునని శెలవిచ్చియున్నారు. అయినను, ప్రాణాధార మగుటచే, ప్రభు చిత్తముల్లేపరాకువెంబడి కేమౌయును. సామ్యభీతినే పరితపించుచున్నారు. ప్రస్తుతము వర్షాకాల మగుటచే చెంతనుండు కాల్వనీరు తెచ్చుకొనుచుండిరి. తరువాత తగు శ్రద్ధ చేయకుండిన ఘోష చెప్పతరము గాదు.

అయినను శ్రీవారు ప్రజానురంజకు లగుటచే, యట్టి చింతను కొంత దూరపరచుకొనుచున్నారు. సదరు చెర్వుక్రింది భూమికి తగినకాల్వ లొమ్ముపర్యంతము ఖుష్కీ తాబా ఏర్పాటుచేసి లిఖితపూర్వక యనుజ్ఞ యిచ్చియున్నారు.

శ్రీవారిరీతిగ తదితరోద్యోగులును ప్రజాక్షేమ మరయుచుండిన రామరాజ్యమున మరతురనుటకు సందియములేదు. అగర్భ శ్రీమంతులైనను; ప్రజాకష్టము తమదిగా నెంచి యట్టి రత్నగర్భులగు శ్రీ అవ్వల్ తాలూకుదారుగారికి ఆయురారోగ్యము లిచ్చుటకు భగవానుని ప్రార్థించుచున్నాము.

జాబులు

శ్రీజుత్ గోలకొండ పత్రికాధిపతిగారికి

శాలీఖు గా షహారేవర్ పత్రికలో అర్యావ్రత విలేఖరి తెలిపిన విషయమునకు జవాబు.

హరిజన సేవకసమితి హైద్రాబాదునుంచి కాలిగోట వెన్నంతరెడ్డిగారు మూడు నెలలనుంచి వేతనముపై జిల్లేని జామాకాను ప్రచారమునకై నియమించబడిరి. వీరు తాలూకాలయందును, గ్రామములందును పనిచేయుచు. చందా వసూలు చేయుచున్నారు.

ఆర్యావ్రతకు నొక ప్రచారకుని పంపుట నిప్పుడు వీలుగాకున్నది. కనుక నక్కడివారు గౌరవ ప్రచారకులుగా నిప్పుడి వీరితోపాటు పనిచేసి సమితికి సహాయులగుదురని ప్రార్థన.

ఇట్లు

యెల్. ఆర్. వాఘాసాహెబు

కార్యదర్శి.

హరిజన సేవకసమితి హైద్రాబాదు.

రాష్ట్రీయ మంత్రులలో అలజడి

[illegible] కమిటీ [illegible] రాష్ట్రీయ [illegible] రాజ్యాంగ సంబంధమైన [illegible] ప్రకటన చేయవలెను. [illegible] రాష్ట్రీయ [illegible]

[illegible]

[illegible] మాటలనుబట్టి రాష్ట్రీయ [illegible] భగ్నమైనదనియు [illegible]

ఇండియాలో [illegible] అధికారి [illegible] తెలిపిరి. అది తనకు చేరవలసిన [illegible] విషయమై చెప్పజాలననెను. అయిన [illegible] మంత్రుల యభిప్రాయములను భారతమం[illegible] [illegible]గారికి తెలియజేయుదునని యనెను. మంత్రులును వారి వారి [illegible] ప్రజాభిప్రాయమును [illegible] యని కోరెను.

పూర్వమువలెనే ఇక ముందుగూడ మంత్రులు తాము పూర్తి సహాయము చేయుదురని చెప్పె. రాష్ట్రీయస్వాతంత్ర్య

ముకు సంకుచితము చేయకుండ బ్రిటిషు ప్రభుత్వమువారిని శక్తివంచనలేకుండ నిరోధించవలసినదిగా రాజ ప్రతినిధిగారిని కోరిరి.

భారత ప్రభుత్వ ప్రకటన

౧౬ వ తేదీని భారతప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటనము గావించినారు

ఇండియామంత్రి, సర్ హోరుగారను, [illegible] యిటీ గారు వ్యక్తి భాధ్యతతో సెలెక్టుకమిటీలో నొసగిన సాక్ష్యమును గురించి ఇండియాకు తంతిద్వార వచ్చిన సంగ్రహవార్తలు కొన్ని సందేహములను కలిగించినట్లు తెలియుచున్నది. బ్రిటిషు ప్రభుత్వమువారికి వ్రాసి [illegible] సంగతులు తెలియుచున్నవి:—

౧. [illegible] సభ్యుని [illegible] ఇప్పటికన్న [illegible] అవసరమగునను [illegible]

౨. [illegible]

౩. [illegible] ఇండియామంత్రి [illegible] మంత్రిగా [illegible] గవర్నరు [illegible] యుపయోగ[illegible] కరముగా నుండునాయని యాలోచింపదగునని [illegible]

౪. అన్ని రాష్ట్రములందును [illegible] గలకష్టములను ఇండియామంత్రి పూర్తిగా [illegible] వ్యక్తపరముగా తెలిపెను.

ఇంకను వివరములు [illegible] యూహింపబడుచున్నది.

జపానుపోటీ ఇండియా భయము

ఇండియా జపాను ఒడంబడిక జూలై అక్టోబరులో ఆప్తమింపగానే చర్య గైకొనుట కనువుగా, భారత పత్రికలవారు [illegible] సహాయ మపేక్షించుచు ఇండియా ప్రభుత్వమునకు విన్నపములు గావించుకొనుచున్నారు [illegible] విదేశములపోటీకి తాళలేని పరిశ్రమల స్థితిగతులు [illegible] ఇండియాప్రభుత్వమువారు రాష్ట్ర ప్రభుత్వములను, వ్యాపారసంఘములను కోరియుండిరి. [illegible] విషయమంతయు క్రోడీకరింపబడెనట్లును. [illegible] జపాను [illegible] వచ్చినప్పుడు ఇండియా ప్రభుత్వమువారు [illegible] పరిశ్రమలలో [illegible] ప్రయాసను వివరించి [illegible] కలసిన [illegible] భారత [illegible] ఈ [illegible] నుపయోగింప వచ్చును.

సికింద్రాబాదు జిల్లామున్సిఫి కోర్టులో

ఓ. యస్. నెం. ౧౩ ఆఫ్ ౧౯౩౩

రాంకిషన్ మోహన్‌లాల్ — వాది

జంగడ బాలారాం — ప్రతివాది

కిషన్ కుమారుకు, జంగడ బాలారాంకు

సాకిన్ కిషన్‌బాగ్, హైదరాబాద్.

నీవు పైజెప్పబడిన వాదివద్ద గుడ్డలుకొని యుంటివి. దానివలన నీవు వాదికి హాలీ రూ. [illegible] లు బాకీపడితివి. ఆబాకీని తర్వాత అయిన వడ్డీతోను, దావాఖర్చులతోను రాబట్టుకొనటకై వాది నీపై దావాచేసియున్నాడని తెలిసికొనుము. ఆదావా హియరింగు ౧—[illegible]—౧౯[illegible] నాటికి వాయిదా వేయబడినది. ఆతేదినాటికి నీవు, స్వయముగా గాని ప్లీడరుద్వారాగాని హాజరు కానిచో, దావా నీవు లేకుండానే విచారింపబడి పరిష్కరింపబడును.

(ఆజ్ఞచేత)

ఏ. రామస్వామి య్యంగారు,

వాదిప్లీడరు.

ది సెంట్రల్ బ్యాంకు: ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము రూ ౩,౩౬,౦౦,౦౦౦

వసూలయిన ౧,౬౮,౦౦,౦౦౦

రిజర్వు, ౨౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతతగ్గు మొత్తపుప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలసీలను క్రమముగా ఇవ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా ఖాతాదారులయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుంచిన డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

ఆసిడ్జన్సురోడు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్)

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలోకెల్ల శ్రేష్ఠము

ఈమాత్రలు

అజీర్ణరోగములను పోగొట్టును.
నరములకు శక్తినిచ్చును.
జ్ఞాపకశక్తికి చురుకుదనము నిచ్చును
రక్తమును శుద్ధిచేసి వృద్ధిచేయును.
బలమును వృద్ధిచేయును.
ప్రాణమునకు నూతనోత్తేజము నిచ్చును.
ఇంకను అనేక లాభములు గలవి.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మీకు నగులకుండ పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసి,

౨౬ బ్రాడ్వే మద్రాసు.

శ్రీకృష్ణా సోపు ఫ్యాక్టరి

నిజాం సబ్బు

నైజాంసబ్బు హైదరాబాదున ఫ్యాక్టరీలో స్వదేశీయులచే తయారగుచున్నది. ఈసబ్బు వస్త్రములు, పట్టు వస్త్రములు ఒళ్లుమొదలగువాటికి వాడిన మురికినిశుభ్రపరచి మంచి సువాసన నిచ్చును. శరీరమునకు రాచినయెడల రోమకూపములలోనుండు మురికినితీసి శరీరమునకు కాంతినిచ్చి సౌందర్యము నిచ్చును. ఈసబ్బు ప్రతిగృహమందు నుండదగినది. సుప్రసిద్ధమైన మా నైజాం సబ్బు నైజాంరాష్ట్రమందును, బరారు దేశమందును చాలా వాడబడుచున్నది. మాఫ్యాక్టరీలో తయారగుసబ్బు బీదసాదల సౌకర్యముకొరకు [illegible] ధరలకు అమ్మబడుచున్నది. నైజాంసబ్బులో ఎట్టిదహైన కొవ్వును చేరలేదు. మరిఏదైన కొవ్వుగాని మరియే యితర పదార్థముగాని యిందులో చేరియున్నదని ఋజువు చేసినవారికి రూ॥ ౨౦౦౦ బహుమాన మివ్వబడును దీనివెల డబ్బా ౧కి ౧౨ అణాలు

మేనేజింగ్, ఏజంట్ **షేక్ చాందు**

ప్రొప్రైయిటర్స్.

కాలేరు క్రిష్ణయ్య అండ్ బ్రదర్స్

మహాంకాళి గుడివీధి, సికింద్రాబాదు-దక్కన్

ది స్టార్ ఆఫ్ యిండియా

ఫై & జ. అస్యూరెన్సు

కంపెనీ లిమిటెడ్

మదరాసు

నైజాంరాష్ట్రపు బ్రాంచి:

హనుమకొండ దక్కను

స్టార్ పాలిసీ లాభములు:

1. పాలిసీలు పాలీహాకాములో నివ్వబడును.
2. పాలిసీలు రద్దుకానేరవు.
3. శాశ్వత అశక్తత జెందినచో భీమా మొత్తమును పొందుట.
4. ఆకస్మిక ప్రమాద మరణము వలన రెండింతల లాభము.
5. తక్కువ ప్రీమియములు.
6. అపాయకాల విస్తరణ.

ఆకర్షణీయములగు పద్ధతుల వివరములకు వ్రాయుడు.

ఏజంట్లు కావలెను.

వెలువడినది. వెలువడినది.

ఉచ్ఛృంఖల విషాదనాటకము

గ్రంథకర్త

సురవరము ప్రతాపరెడ్డి. బి. ఏ. బి. ఎల్.

ఉత్తమ ఫెదర్‌వైటు కాగితములు ౧౦౦ పుటలు.

ఇదికాశ్మీర దేశపు ౧౨ వ. శతాబ్దమందలి చరిత్రకు సంబంధించిన నాటకము

వెల ౧౨ అణాలు మాత్రమే

ప్రకాశకులు—గోలకొండ పత్రికాలయము

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములను స్టార్ ఆఫ్ ఇండియా పెన్సళ్లను, ప్రింటింగుఇంకు మొదలగునవి యెల్లప్పుడు స్టాకులో నుండును. వ్యాపారస్థులకు మా పుస్తకములపై వారిపేర్లు అచ్చొత్తించి యిచ్చెదము. పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డరును జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో జరుపవలెను.

ది దక్కన్ స్టేషనరీ మార్టు
(మద్రాసు పెన్సళ్లకు ఏజంట్లు
కాచిగూడ. హైదరాబాదు)

శ్రీకృష్ణభవను హోటలు

ఆబిడ్ బిల్డింగు హైద్రాబాదు

ఇచ్చట మంచి భోజనము సకాలమునకు లభించును. ఇష్టమైన ఫలహారములు దొరకును. ప్రయాణీకులకు సౌకర్యములు గలవు. నేషనరీ సామానులు మొదలైనవి ఈహోటలు లభించును. కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

Sree Krishna Bhavan Hotel.

Reg No M. 2185

G No N [illegible]

STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna R